

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

బాధ్యతలు స్వీకరించిన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 6 జూన్ 2025 | ■ 12 పేజీలు






# రైతు మెడకు 'నకిలీ' ఉచ్చు

వివరాలు 6లో

- పత్తి రైతులను పట్టిపీడిస్తున్న నకిలీ బెడద
- ఆంధ్ర నుంచి దిగుమతి చేసుకొని రహస్య ప్రాంతాల్లో డంప్..
- మారుమూల గిరిజన గ్రామాల్లో విచ్చలవిడిగా దందా
- ప్రతియేటా మారుమూల మండలాల్లో భారీగా స్వాధీనం
- నకిలీ విత్తనాలతో ఏటా నష్టపోతున్న అన్నదాతలు
- ఉమ్మడి జిల్లాలో ప్రతీ రోజు ఏదో ఒక చోట పట్టుబడుతున్న వైనం
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న అధికారులు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఖరీఫ్ సీజన్ వచ్చిందంటే చాలు అన్నదాతలు విత్తనాలు కొనుగోలు చేసి వ్యవసాయాన్ని ప్రారంభిద్దామని కలలు కంటారు. కానీ అమాయక రైతులను మోసపుచ్చి లాభాలు గడించాలని వ్యాపారులు అదును కోసం వేచి చూస్తుంటారు. అధిక ధిగుబడి తక్కువ ఖర్చు అంటూ రైతన్నను నమ్మబలికి నకిలీ విత్తనాలను అంటగట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. అందుకే రైతులు అప్రమత్తంగా ఉండి విత్తనాలు కొనుగోలు చేయాలని అధికారులు పేర్కొంటున్నారు. మారుమూల మండలాల్లో ప్రతీయేటా విజిలెన్స్ అధికారులు నకిలీ విత్తనాలు, గ్లైఫోసేట్ గడ్డి మందులను భారీగా స్వాధీనపర్చుకుంటున్నారు. నకిలీ నిత్తనాలతో పట్టుబడిన అక్రమ వ్యాపారులను అధి కారులు విచారిస్తున్నప్పుడు గ్రామాల్లోని దళారులు, వ్యాపా రుల ద్వారా రైతులకు నేరుగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దందా భారీ ఎత్తున సాగుతున్నట్లు వెల్లడవుతోంది. జిల్లా వ్యాప్తంగా ఎక్కువ విస్తీర్ణంలో పత్తి పంటను సాగుచేస్తున్నారు.



## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

- పర్యావరణ రక్షణకు ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యత మొక్కలు నాటి సంరక్షించాలి..
- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ మొక్కను నాటి ఆదర్శంగా నిలిచిన నూతన జంట
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- ఇకపై సింగరేణిలో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం : సీఎండీ ఎన్.బలరామ్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై దృష్టిసారించాలన్నారు. సింగరేణిలో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు సంస్థ సీఎండీ బలరామ్ నాయక్ తెలిపారు.

## చేయి చాఛీ.. ఏసీబీకి చిక్కి

- రూ.6వేలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి
- ప్రోత్సహించిన ఇంచార్జీ ఆర్ఎస్ఐ కూడా..
- నిర్మల్ జిల్లాలో ఘటన..



## పోలీసు జాగిలాలకు ఈత కొలను



దళారుల మాయాజాలం



## బ్యాంక్‌కు వచ్చిన రైతన్నకు బ్యాండ్ వేద్దామనుకున్న దళారులు

- బ్యాంకుల్లో దళారులదే హవా..
- పరాకాష్టకు చేరుతున్న అక్రమాలు
- రైతు వేషధారణలో వెళ్లిన పోలీసులు
- తర్వాత అతనెవరో తెలిసి షాక్!
- మోసం చేస్తూ పట్టుబడ్డ దళారులు
- రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2

అడవుల జిల్లాలో రైతులను టార్గెట్ చేసి నిండా ముంచుతున్న నయా కేటుగాళ్ల భరతం పట్టారు జిల్లా పోలీసులు. అలా.. ఇలా.. కాదు రైతు వేశాధారణలో వెళ్లి రైతులను మోసం చేస్తున్న బ్యాంకు బ్రోకర్లను పట్టుకున్నారు. ఏక కాలంలో నాలుగు మండలాల్లో రైడ్స్ నిర్వహించి రైతులను నిండా ముంచుతున్న దళారుల తాట తీశారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో లోన్ రెన్యూవల్ కోసం రైతుల నుండి కమిషన్ తీసుకుంటూ మోసం చేస్తున్న 9 మంది బ్రోకర్లను రైతు వేషంలో వెళ్లి పట్టుకున్నారు. ఇచ్చోడ సీఐ బి. రాజు నేతృత్వంలో పోలీసులు పక్కా ప్లాన్‌తో దాడి చేసి పట్టుకున్నారు. బ్యాంకులో రైతులను మోసం చేస్తున్న 9 మందిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. ఇదే స్టైల్‌లో జిల్లా వ్యాప్తంగా 34 మందిపై చీటింగ్ కేసు నమోదు చేసి వారి వద్ద నుండి పత్రాలు స్వాధీనం చేసుకున్నారు.




## ఇకపై సింగరేణిలో ప్లాస్టిక్
# వినియోగంపై సంపూర్ణ నిషేధం

సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ నాయక్




**మంచిర్యాల, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 'ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం' అనే నినాదం తీసుకున్నారని, దీనిని అనుసరిస్తూ సింగరేణి హైదరాబాద్ కార్యాలయంతో పాటు సింగరేణి లోని అన్ని ఏరియాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టింగ్ బాటిళ్లను మొత్తానికే వినియోగించొద్దని స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి తన సందేశం ఇచ్చారు. సింగరేణి సంస్థలో ఇప్పటికే పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపడుతున్నామని, కొన్నిచోట్ల ప్లాస్టిక్ ను వాడటం మానేశారని అయినప్పటికీ ఈ ఏడాది ఇచ్చిన ప్రపంచ పర్యావరణ నినాదాన్ని అనుసరించి సింగరేణి కార్యాలయాలు, గనులు, డిపార్ట్మెంటులలో ప్లాస్టిక్ తో తయారు చేసిన బాటిల్స్, ప్లేట్లు, వస్తువులు తదితరాలపై ఇక సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థలోని అధికారులు, కార్మికులు, ఉద్యోగులు దీనికి సహకరించాలని సీఎండీ బలరాం కోరారు. తమ ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని సూచించారు. పర్యావరణం పట్ల అభిమానంతో తాను ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా 19 వేల మొక్కల్ని నాటానని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సంస్థ డైరెక్టర్లు, ఇతర కార్మికులు కూడా మొక్కలు నాటడం ప్రారంభించారని ఇది ఎంతో సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 3 మొక్కలు నాటాలని, అటువంటి ఆసక్తి గల వారికి సింగరేణి సంస్థ ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి ప్రాంతాల్లో ఎండాకాలం 50 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండేవని, సింగరేణి సంస్థ విస్తారంగా మొక్కలు నాటిన కారణంగా, ఆ మొక్కలు అడవులుగా పెరిగి వాతావరణ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పడిపోయాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కు ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గని ఉన్న అంగుల్ ప్రాంతంలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్లు స్థానికులు తెలియజేశారని చెప్పారు కనుక అక్కడ కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సింగరేణి సంస్థ సంసిద్ధమవుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ డీ ఎం. సుభాని, జనరల్ మేనేజర్ ఎన్.వి. రాజశేఖర్ రావు, వివిధ విభాగాల ఉన్నతాధికా రులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పర్యావరణం పై నిర్వహించి నవ్యాసరచన పోటీల్లో గెలుపొందిన బహుమతుల్ని అందజేశారు.



ఎంపీ వంశీకృష్ణ ఏడాది పాలన

## విజయోత్సవ సభ

**మందమర్రి, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంలో విజయోత్సవ సభ జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు రాష్ట్ర నాయకుడు బండి సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై గడ్డం వంశీ కృష్ణ ఏడాది పాలన గురించి మాట్లాడుతూ గత నలభై సంవత్సరాల కాలం నుండి పెద్దపల్లి పార్లమెంట్ కి గడ్డం కుటుంబానికి అభినవ సంబంధం ఉన్నదన్నారు. సింగరేణి కార్మికులకు పెన్షన్ పెంచాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నూట నలభై కోట్లతో నిధులు తెచ్చి కార్మికుల కళ్ళలో ఆనందం చూశాడన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో జోడే వాగు దాటాలంటే ప్రజలు నానా ఇబ్బందులు పడేవారని, తక్షణమే కేంద్రంతో మాట్లాడి జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ వంద కోట్లతో పనులు పూర్తి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కళాకారులతో పాటు అన్నదాన కార్యక్రమం జరిగింది. రాంరెడ్డి, తిరుమల్ రెడ్డి, ఇసాక్, జావేద్ ఖాన్, రాయబారపు కిరణ్, సంపత్ ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## చింతలమానేపల్లిలో పోడు రైతుల ఆందోళన

**చింతలమానేపల్లి, జూన్ 5 (ప్రభాత సమాచారం)**



ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలో దింద గ్రామ పోడు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తాము 70 సంవత్సరాలుగా పోడు భూమి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, పోడు భూమి కోసం పోరాటానికి సిద్ధమయ్యారు. మా భూములు మాకే కావాలని, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని పోడు రైతుల డిమాండ్ చేశారు. కొత్త పోడు కొట్టేది లేదని, పాత పోడు భూములు వదిలేది లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పోడు భూముల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోడు రైతులు చేస్తున్న ఆందోళనకు గురువారం రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు పలికారు. బీఆర్ఎస్ నాయకులు బెజ్జూరు మండల అధ్యక్షుడు బూస సారయ్య, చింతలమానేపల్లి మండల నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ డిగ్రీ కళాశాలలో దోస్త్ ప్రవేశాలు



**ఇచ్చోడ, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

డిగ్రీ కళాశాలలో దోస్త్ ఆన్లైన్ ప్రథమసంవత్సర అడ్మిషన్లకై ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం వారం రోజుల నుండి విస్తృత ప్రచారం చేస్తున్నారు. అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా గురువారం ఇచ్చోడ మండలంలోని పలు గ్రామాలతో పాటు గుడిహత్నూర్ మండలంలోని మన్నూరు, కొలాహ్మారి, శాంతాపూర్, ఉమ్రి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, చక్కటి వసతులు ఉన్నాయని, ఇక్కడ చేపడుతున్న జిజ్ఞాస, యువ తరంగం, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలద్వారా విద్యార్థుల నైపుణ్యాలువెలికితీసే అవకాశంఉందని,అంతేకాకుండా పోటీపరీక్షల కోసం సన్నద్ధమయ్యే విద్యార్థులకు చక్కటి మార్గదర్శనం లభిస్తుందని మంచి చదువు కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడను విద్యార్థులు ఎంపికచేసుకోవాలన్నారు. చాలా కాలంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకుండేదని ప్రస్తుతం ఉన్న కళాశాలలో చేరి బలోపేతం చేసుకోవలసినఅవసరముందని తెలిపారు. అడ్మిషన్లలో భాగంగా కళాశాలవైస్ ప్రిన్సిపాల్ సరస్వతి, మధు, మురళి, డాక్టర్ అనిత, నర్సయ్య దయాకర్, విజయకుమార్, తిరుపతి తదితర అధ్యాపకులున్నారు.



## రైతు వేషధారణలో
# వెళ్లిన పోలీసులు

మోసం చేస్తూ పట్టుబడ్డ దళారులు

**ఆదిలాబాద్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను కొంతమంది దళారులు వారే వడ్డీతో సహా కట్టేసి తిరిగి రైతులకు అధికరుణాన్ని వచ్చేలా చేసి.. రైతు నుండి రూ.5 నుంచి రూ.10 వేల వరకు వసూలు చేసిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో బుధవారం జిల్లా వ్యాప్తంగా 9 మండలాల్లో జిల్లా పోలీసులే రైతులుగా వేషధారణ మార్చి 16 బృందాలను ఏర్పాటు చేసి బ్యాంకులకు తరలించగా..కొంతమంది దళారులు రైతులనుకొని పోలీసులతో బేరసారాలు చేయడం,రైతు రుణం తామే కట్టి ఎక్కువ రుణాన్ని కేటాయించి వచ్చిన దానిలో తమకు వాటా ఇవ్వాలని బేరసారాలు జరిపినట్లు తెలిపారు. ఇలా జిల్లాలోని ఉట్నూర్, నార్నూర్, నేరడిగొండ, ఇచ్చోడ, బేల, తలమడుగు, భీంపూర్, మావల, ఇంద్రవెల్లి ప్రాంతాలలో వివిధ బ్యాంకుల వద్ద రైతులను మోసం చేస్తున్న 34 మంది దళారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారిపై చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.రైతులను మోసం చేస్తే సహించేది లేదని, ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను దుర్వినియోగం చేస్తూ ప్రతి సంవత్సరం రైతుల వద్ద నుండి డబ్బులను దండుకుంటున్న దళారుల పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్పీ హెచ్చరించారు. బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని దళారులు, మధ్యవర్తులను రైతులకు దూరంగా ఉండే విధంగా సూచనలు చేయాలని తెలిపారు.



## భూసమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు

నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మామడ, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

ప్రజల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం మామడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించి అమలులోకి తెచ్చిందని తెలిపారు. కుంటాల మండలంలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద



సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు రెండో విడత భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించబోతున్నామని చెప్పారు. గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు సక్రమంగా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను వేగంగా పూర్తి చేయాలి



- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ..
- ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా..
- భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారం
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
భూసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులని తలపెట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులతో భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సును మండల తహశిల్దార్ కృష్ణ, సిఐలతో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాల్లో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని భీమారం మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్త్రావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. మండలంలోని పెర్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును బెల్లంపల్లి ఆర్డీవో హరి కృష్ణతో కలిసి హాజరై దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.మహేందర్‌లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని లబ్ధిదారుడికి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇంటిని పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.





# లబ్ధిదారులు 3 నెలల రేషన్ సన్నబియ్యం తీసుకోవాలి





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని రేషన్కార్డుదారులు 3 నెలల బియ్యం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లోని గల 5, 8 నంబర్లు గల చౌకధరల దుకాణాలను సందర్శించి రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్నబియ్యంను ఈ నెల 30వ తేదీ వరకు రేషన్కార్డుదారులకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాలో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే ఈ-పాస్ ఇంజనీర్లు వెంటనే పరిష్కరించి బియ్యం పంపిణీ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో సన్నబియ్యం నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, చౌకధరల దుకాణం వద్ద తమకు కేటాయించిన రేషన్ సన్నబియ్యం తీసుకోవచ్చని తెలిపారు. రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను మండల స్థాయిలో మండల తహశిల్దార్లు, జిల్లా స్థాయిలో జిల్లా పౌరసంబంధాల అధికారి పర్యవేక్షిస్తారని, బియ్యం నిల్వలు అవసరం ఉన్నట్లయితే తమను సంప్రదించినట్లయితే వెంటనే సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్‌కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెట్లు మనకు నీడను, ఆక్సిజన్‌ను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొరకు పోరాడే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ తమ జన్మదినాలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విత్తనాల ధరలు తగ్గించాలి

**జన్నారం, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
భూమిలో సారం పెంచేందుకు పచ్చిరొట్ట ఎంతో ఉపయోగపడుతుంది. ఇది సేంద్రియ ఎరువుగానూ సహాయపడుతుంది. ఏటా వర్షాకాలం ప్రారంభంలో రైతులు పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము సాగు చేస్తుంటారు. కానీ ఇప్పుడు వీటి విత్తనాల ధరలు పెరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జీలుగ, జనుము విత్తనాల ధరలను తగ్గించాలని కోరుతూ సర్పంచుల ఫోరం జన్నారం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్ గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి సంగీతకు వినతి పత్రం అందజేశారు. అధికారులు ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను తగ్గించాలన్నారు. కార్యక్రమంలో మలావత్ ప్రేమ్ సింగ్, సంతోష్ నాయక్, మల్లయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**మంచిర్యాల, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆపరేషన్ కాగర్‌ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పత్రం అందజేశారు. వివిధ పార్టీలు ప్రజా సంఘాల నాయకులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు రేగుంట చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆపరేషన్ కాగర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం వింత పోకడను అవలంబిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు తుపాకులు పక్కనపెట్టి శాంతి చర్చలకు వస్తామని ఆదివాసుల హక్కుల కోసం పోరాడుతున్నామని లేఖలు పంపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ధారణ కమిటీలు ఏర్పాటు చేయకుండానే ఆపరేషన్ కాగర్ పేరుతో మావోయిస్టులను అణచివేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. గిరిజనులకు ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన షెడ్యూల్ 5,6కు సంబంధించిన ఆదివాసీ చట్టాలను అమలు చేయాలన్నారు. అన్యాయం జరుగుతున్న పేదల పక్షాన నిలబడాలని మావోయిస్టులు కోరుతున్నారని గుర్తు చేశారు. మధ్య భారత దేశంలోని అటవీ సంపద మొత్తం ఆదివాసీలకు చెందాలన్నారు. ఆ సంపదను దోచుకోవడానికి వారిని అణిచివేయడం దారుణం అని మండిపడ్డారు. సెట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో ఎంక్వైరీ కమిషన్ వేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. జంగం చెప్పిన విధంగానే ముందుకు వెళ్తామని లొంగిపోవడానికి కూడా సిద్ధమవుతున్నామని మావోయిస్టులు తెలుపుతున్న కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పక్ష నాయకులు పాల్గొన్నారు.



# నిర్దేశిత లక్ష్యాలను సమర్ధవంతంగా పూర్తి చేయాలి

**వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని సంక్షేమశాఖకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో సి.డి.పి.ఓ.లు, బాలల పరిరక్షణ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మహిళ, శిశ, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖకు కేటాయించిన నిర్ధేశిత లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 3–5 సం?ల పిల్లలతో ఆటలు ఆడించాలని, జిల్లాలో 32 మంది సూపర్వైజర్లు ఉన్నారని, ఒక్కొక్కరికి 30 అంగన్వాడీ కేంద్రాలను కేటాయించాలని, ప్రతి రోజు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్లు సందర్శించాలని తెలిపారు. గర్భిణులకు, పసిపిల్లలకు టీకాలు, పిల్లలకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, అంగన్వాడీ కేంద్రాలలో సామాగ్రి నిల్వలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఫొటోలతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ తయారు చేయాలని తెలిపారు. అద్దె భవనాలు, మూత్రశాలలు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆరోగ్య లక్ష్మి పథకాన్ని పకడ్బంధీగా చేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన దివ్యాంగుల జాబితా రూపొందించాలని, సఖి కేంద్రం ద్వారా బాధితులకు, సంబంధీకులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బాధితులకు త్వరితగతిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఇందిరా మహిళా శక్తి పథకంలో పొందుపరిచిన అంశాలను మహిళలకు వివరించి ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. బాలల సంరక్ష ణకు సంబంధించి రెస్క్యూ ఆపరేషన్స్ ఉన్నందున న్యాయ మూర్తులు హాజరవుతారని, పోక్సో బాధితులకు పరిహారం ఇప్పించాలని తెలిపారు. బాల్య వివాహాలు నిరోధించాలని సూచించారు.



## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి

**డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్**

**బజార్‌హత్నూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు వహించాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ కోరారు. మండలంలోని టెంబి గ్రామంలో వైద్య శిబిరాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఇంటి చుట్టూ మురికి కాల్వల్లో నీటి నిల్వ ఉండడం వల్ల దోమలు అధికమవుతాయని , నీటి నిల్వ ఉన్నచోట శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. వర్షాకాలంలో బోర్లలో నీరు మారుతుందని, త్రాగునీరు విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. వైద్య శిబిరం ప్రక్రియను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు అలేఖ్య, వైద్య సిబ్బంది దివ్య, సుశీల, రాణి, రవీందర్, అభిషేక్, రవి, గాజుల రమేష్, విజయ, మంజుల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటిన వైద్యులు



**ఖానాపూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య బృందం మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని వైద్యులు ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వైద్యురాలు స్వర్ణ రెడ్డి మాట్లాడుతూ... నాటిన ప్రతి మొక్క 1000 మందికి జీవనాధారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ సుధీర్, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ సందీప్, ఆరోగ్య శ్రీ, డయాలసిస్ సిబ్బంది ఉన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

**బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**



**బెల్లంపల్లి, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా బెల్లంపల్లి పట్టణం కాల్ టెక్స్ ఏరియాలో సీసీ కెమెరాలపై కల్పించిన అవగాహనాతో కాలనీ వాసులు, వ్యాపార సంస్థల యాజమాన్యం సహకారంతో 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గురువారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ కాలనీ వాసులతో కలిసి కమ్యూనిటీ సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవికుమార్ మాట్లాడారు. సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం అన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని స్పష్టం చేశారు. ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయన్నారు. సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన స్థానిక ప్రజాప్రతినిధులను, కాలనీ వాసులను ఏసీసీ, సిఐ అఫ్జలుద్దిన్, స్థానిక ఎస్సైతో కలిసిసన్మానించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్జలుద్దిన్, ఎస్సై మహేందర్ పోలీస్ సిబ్బంది, కాల్ టెక్స్ ఏరియా ప్రజలు పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు

**దండేపల్లి, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది గురువారం ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలోని విత్తనాలు, వాటి లేబుల్లను పరిశీలించారు. దుకాణంలో ఉన్న స్టాకు వివరాలను, రిజిస్టర్లో నమోదు చేసిన స్టాక్ వివరాలతో పోల్చి చూశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్, పట్టణ ఎస్ఐ తైసినోద్దీన్‌లు మాట్లాడుతూ... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పలు విత్తనాల దుకాణాలను తనిఖీ చేశామన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేయవద్దని, నకిలీ పత్తి విత్తనాల బారినపడి మోసపోవద్దన్నారు. ప్రతి విత్తన షాపులో నాణ్యమైన విత్తనాలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా షాపు యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు అమ్మినా, అటువంటి విత్తనాలు పెట్టినా, ఆ విత్తనాల సరఫరా చేసినా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవం

**బెల్లంపల్లి, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్‌లో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి మనుగడకు చెట్లు ఎంతో అవసరమన్నారు. నేడు ఆధునిక పోకడలతో చెట్లను ఇష్టం వచ్చినట్లు నరికివేయడంతో వాతావరణంలో మతుల్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైసీఎంఓ డాక్టర్‌ఎం మధు కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# ముందే గుర్తిస్తేనే.. క్షయ వ్యాధిని అరికట్టవచ్చు

**జిల్లా క్షయ నివారణాధికారి సుధాకర్ నాయక్**

**మంచిర్యాల, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తేనే వ్యాప్తిని అరికట్టవచ్చునని జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని గొల్లవాడ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణకై అవగాహన కల్పించారు. రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలనీ, జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారనీ, క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల వెయ్యి రూపాయల చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగితే చికిత్స ప్రారంభించి



వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి, పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచించారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి తీసుకొచ్చారు. బిపి షుగర్ లతో సహా 50కి పైగా పరీక్షల కోసం సేకరించి టి–హబ్ కి పంపించారు. ఈ శిబిరంలో ప్రోగ్రాం అధికారి ప్రసాద్, డాక్టర్ రాము, డాక్టర్ ప్రత్యూష, శివప్రతాప్, సీహెచ్ఓ రామమూర్తి, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, క్షయ విభాగం సిబ్బంది జిల్లా ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ సురేందర్, సాయరెడ్డి, స్వప్న, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత, మాజీ కౌన్సిలర్ సదానందం, ఆర్బీఎస్కే సిబ్బంది, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కేసులు

**భూభారతి సదస్సులు, ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మిక తనిఖీ**



**ఆదిలాబాద్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. జిల్లాలో గురువారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ భూ భారతి రెవెన్యు సదస్సులను పరిశీలించారు. అదేవిధంగా విత్తన, షాపులు, ఎరువుల గోదాంలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదిలాబాద్ రూరల్ మండలంలోని ఆర్లి (బి), చందా (టి) గ్రామాల్లోని విత్తనాల షాపును, ఎరువుల గోదాంలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించి, విత్తనాల బ్యాగ్‌లపై ఉన్న లాట్ నంబర్ తదితర వాటిపై అరా తీశారు. అదేవిధంగా భూ భారతి రెవెన్యు సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరును పరిశీలించి, ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, గ్రామస్తులు దరఖాస్తులు ఏ సమస్యపై పెట్టుకున్నారు, ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నది, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతితో భూ సమస్యలు పరిష్కారానికి రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సదస్సులను జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనా లు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవ డం జరిగిందనీ, నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు పెట్టడం జరుగుతున్నదని స్పష్టం చేశారు. విత్తనాల సరఫరా, నాణ్యత, నియంత్రణ, ధరల పట్టికలు ఏర్పాటు చేయాలన్నా రు.కలెక్టర్ వెంట తహిసీల్దార్ గోవింద్, మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ ఉన్నారు.






## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు

**దస్తూరాబాద్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
అర్హులైన వారికి తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి ధ్రువపత్రాలను అందజేస్తుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం దస్తురాబాద్ మండలంలోని దేవునిగూడెంలో ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషితోనే ఇందిరమ్మ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.

## విగ్రహాల వద్ద కంచె ఏర్పాటు

**నిర్మల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని చేను గేటు వద్ద రాంజీ గౌడ్ కొమరం భీమ్ విగ్రహాల వద్ద రక్షణ కోసం బుధవారం అధికారులు ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో విగ్రహాల చుట్టూ ఖాళీ స్థలం ఉండడంతో మందుబాబులు అక్కడే మద్యం సేవించి ఖాళీ సీసాలను అక్కడే ఉంచడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గిరిజన సంఘ నాయకులు అధికారులకు నివేదించడంతో అధికారులు కంచెను ఏర్పాటు చేశారు. విగ్రహాల చుట్టూ ఉన్న చెత్తాచెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఆనంద్‌రావు, శంభు భీంరావు, సూర్య భాను తదితరులున్నారు.




**జాయింట్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని**

# డాక్యుమెంట్ రైటర్ల ఫిర్యాదు

**ఆదిలాబాద్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్టర్ -1గా విధులు నిర్వహిస్తున్న విజయకాంత్ రావుపై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన డాక్యుమెంట్ రైటర్లు ఆదిలాబాద్ అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవికి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని 59 సర్వేనెంబర్ భూమిలో ఇటీవల జాయింట్ సబ్ రిజిస్టర్ ఎల్ఆర్ఎస్ లేకుండా 80 ప్లాట్ లకు రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. గతంలో సైతం ఈయన ఏజెన్సీ ప్రాంతమైన ఈ యాపలగూడలో సరైన పత్రాలు లేని స్థలానికి సైతం రిజిస్ట్రేషన్ చేశారని ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం అవినీతి ,అక్రమాలకు నిలయంగా మారిందని, డబ్బులు లేనిదే ఏ పని జరగడం లేదని డాక్యుమెంట్ రైటర్ల సంఘం నాయకులు ఆరోపించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బంది దళారులుగా అవతారమెత్తి, ఇండ్ల స్థలాల కొనుగోలుదారుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని అవినీతిపై ఇంతకుముందు అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించు కోలేదన్నారు. సబ్ రిజిస్టర్ విజయకాంత్ రావుతోపాటు సిబ్బంది అవినీతిపై రిజిస్ట్రేషన్ శాఖ డీజీకి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎంపీ నగేష్



**బజార్‌హత్నూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆదిలాబాద్ ఎంపీ నగేష్ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సం సందర్భంగా సొంత గ్రామమైన జాతర్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూల మొక్కలు, గ్రామంలోని పలు వీధుల లో మండల నాయకులు గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందర, పంట పొలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలకు మొక్కలు నాటడం మంచి అలవాటన్నారు. జాతర్ల గ్రామంలో ప్రతి ఇంట చెట్లు ఉంటాయని, గ్రామంలో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, మాజీ జడ్పీటీసీ తాటిపల్లి రాజు, సహకార సంఘం చైర్మన్ వెంకన్న, గణేష్, నందు, రాములు, వినాయక్, చంద్రకాంత్ పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక చేసిన డీసీపీ

**లక్షెట్టిపేట, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గురువారం స్టేషన్‌లో రికార్డులతో పాటు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... పిటిషన్లను పెండింగ్‌లో పెట్టకూడదని, పని నిమిత్తం స్టేషన్‌కు వచ్చిన సందర్శకులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. ఆయన వెంట సిఐ రమణమూర్తి ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**నిర్మల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**



జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్లో ప్రవేశాల కోసం అరులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి జాదవ్ అంబాజీ నాయక్ తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరం గాను మొత్తం 25 సీట్లు అందుబాటులో ఉన్నాయని మూడవ తరగతిలో 13, ఐదవ తరగతిలో ఆరు, ఎనిమిదో తరగతిలో ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈనెల తొమ్మిది నుంచి 17 వరకు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 20న జిల్లా అధికారుల సమక్షంలో లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు 1,50,000 ఆదాయం పట్టణ విద్యార్థులకు రెండు లక్షల ఆదాయం ఉన్నవారు అర్హులని ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు

**కడెం, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
ప్రజలందరికీ ఇల్లు కట్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండో విడత ఇండ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. పంపిణీలో అవినీతి అక్రమాలు జరిగిన నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు.



# ఆర్‌సీబీ ఐపీఎల్ కప్ గెలిచిందని వెయ్యి మందికి అన్నదానం

**బజార్‌హత్నూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
18వ సీజన్‌లో చాంపియన్స్ ట్రోఫీ ఆర్‌సీబీ గెలిచినందుకు గాను ఓ యువకుడు వెయ్యి మందికి అన్నదానం చేసి అభిమానాన్ని చాటుకున్నాడు. బజార్‌హత్నూర్ మండల కేంద్రానికి చెందిన కొంగర్ల పటాస్ ప్రశీత్ అనే యువకుడు క్రికెట్ అభిమాని. అందులో విరాట్ కోహ్లికి, ఆర్సీబీకి వీరాభిమాని. ఈ సారైనా ఆర్‌సీబీ కప్ గెలువాలని కోరుతూ గ్రామంలో అన్నదానం చేపట్టాడు. తిరుపతి, శబరిమలై, శ్రీకాళహస్తి, శ్రీశైలం ఆలయాలకు వెళ్లి ఆర్‌సీబీ విజయం సాధించాలని మొక్కుకున్నాడు. మంగళవారం అహ్మదాబాద్ వేదికగా పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 6 రన్స్ తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. అన్నదానం కార్యక్రమంలో యువకులు లక్ష్మణ్, సంతోష్, సాయి, రాము, పవన్, శేఖర్, సుకుమార్, హరి, రాములు, సంతోష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





# సబ్జా గింజలతో ఫుల్ ఆరోగ్యం..



మనకు ఆరోగ్య ప్రయోజనాలను ఇచ్చే వాటిలో సబ్జా గింజలు ఒకటి. ఇక ఈ వేసవిలో సబ్జా గింజలు చేసే మేలు అంతా ఇంతా కాదు. వేసవి తాపానికి తల్లడిల్లుతున్న ప్రతిఒక్కరికి సబ్జా గింజలతో బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయి. అధిక వేడితో ఇబ్బంది పడేవారు రోజుకు మూడు సార్లు నానబెట్టిన సబ్జా గింజల నీళ్ళు తాగడం వలన వేడి నుండి మీ శరీరం చల్లబడి మంచి ఉపశమనం పొందుతారు.



**ధిక బరువును తగ్గించడానికి సబ్జా గింజలు**

ధిక బరువుతో సతమతం అయ్యేవారు అనేక నారోగ్య సమస్యలకు లోనవుతుంటారు. వారు సబ్జా గింజల నీళ్లను తాగడం వలన మంచి ప్రయోజనం ఉంటుంది. కేలరీలు తక్కువగా కలిగిన సబ్జా గింజలలో ,ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది ఆకలిని తగ్గిస్తుంది, ఒంట్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ని తగ్గిస్తుంది. అధిక బరువు సమస్య సబ్జా గింజలను తీసుకుంటే పరిష్కారం అవుతుంది.

**గుండె సంబంధిత వ్యాధులను నయం చేస్తుంది**

గుండె సంబంధిత వ్యాధులున్న వారికి ఈ సబ్జా గింజలను నానబెట్టి తాగడం వలన గుండె జబ్బుల నుండి విముక్తి పొందుతారు. ఎందుకంటే సబ్జా గింజలలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి.బీపీ తగ్గిస్తాయి. రక్త ప్రసరణకు దోహదపడతాయి. ఆర్థరైటిస్ సమస్యలు, శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి.

**చర్మ సంబంధిత వ్యాధులకు సబ్జా గింజలు**

చర్మం పొడిబారకుండా మృదువుగా ఉండేందుకు సబ్జా గింజలు తోడ్పాడుతాయి , చర్మం పై నల్ల మచ్చలు ,మొటిమలు,గజ్జి , తామర వంటి చర్మ సంబంధిత వ్యాధులున్న వారికి సబ్జా గింజల నీళ్ళు తాగడం వలన త్వరితగతిన మార్పు వస్తుంది అని ఆయుర్వేద నిపుణులు చెప్తున్నారు. అరికాళ్ళు పగుళ్ళు ,లేదా అరికాళ్ళలో మంటలు కలిగే వారికి కూడా పగుళ్లను ,మంటలను నియంత్రించడంలో సబ్జా గింజలు పనిచేస్తాయి.

**సబ్జా గింజలను ఈ పద్ధతులలో తగిన మోతాదులో తీసుకోండి :**

శరీరంలో సమస్యలు ఉన్నాయి అని ఎలా బడితే అలా సబ్జా గింజలను ఉపయోగించటం మంచిది కాదు.సబ్జా గింజలను తీసుకోవాలనుకుంటే మినిమం ఒక ఎనిమిది గంటలకు ముందుగా సబ్జా గింజలను నీళ్లలో నానబెట్టి బాగా నాని ఉబ్బిన సబ్జా గింజలను ఒక గ్లాసు నీళ్లలో గాని లేదా చల్లారిన పాలల్లో గాని లేదా నిమ్మకాయ రసంతో కానీ కలిపి తాగితే మంచి ఫలితాలు ఉంటాయి.



# రైతు మెడకు 'నకిలీ' ఉచ్చు

**రైతులను పట్టిపీడిస్తున్న నకిలీ బెడద**
**రైతు మెడకు 'నకిలీ విత్తనాల' ఉచ్చు**
**- గ్రామాల్లో విచ్చలవిడిగా దందా**
**- ప్రతియేటా మారుమూల మండలాల్లో భారీగా స్వాధీనం**
**- నకిలీ విత్తనాలతో ఏటా నష్టపోతున్న అన్నదాతలు**
**- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న అధికారులు**

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఖరీఫ్ సీజన్ వచ్చిందంటే చాలు అన్నదాతలు విత్తనాలు కొనుగోలు చేసి వ్యవసాయాన్ని ప్రారంభిద్దామని కలలు కంటారు. కానీ అమాయక రైతులను మోసపుచ్చి లాభాలు గడించాలని వ్యాపారులు అదును కోసం వేచి చూస్తుంటారు. అధిక ధిగుబడి తక్కువ ఖర్చు అంటూ రైతన్నను నమ్మబలికి నకిలీ విత్తనాలను అంటగట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. అందుకే రైతులు అప్రమత్తంగా ఉండి విత్తనాలు కొనుగోలు చేయాలని అధికారులు పేర్కొంటున్నారు. మారుమూల మండలాల్లో ప్రతీయేటా విజిలెన్స్ అధికారులు నకిలీ విత్తనాలు, గ్లైఫోసేట్ గడ్డి మందులను భారీగా స్వాధీనపర్చుకుంటున్నారు.

**భారీగా అక్రమ దందా..**

నకిలీ నిత్తనాలతో పట్టుబడిన అక్రమ వ్యాపారులను అధికారులు విచారిస్తున్నప్పుడు గ్రామాల్లోని దళారులు, వ్యాపారుల ద్వారా రైతులకు నేరుగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దందా భారీ ఎత్తున సాగుతున్నట్లు వెల్లడవుతోంది. జిల్లా వ్యాప్తంగా ఎక్కువ విస్తీర్ణంలో పత్తి పంటను సాగుచేస్తు న్నారు. జిల్లాలోని మారుమూల మండలాలైన చింతలమానే పల్లి, కౌటాల, బెజ్జూరు, దహెగాం, పెంచికలపేట మండలా ల్లోని దాదాపు అన్ని గ్రామాల్లో నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టే ప్రయత్నం ఇప్పటికే మొదలుపెట్టారు. తాజాగా దహెగాం మండలకేంద్రంలో కలుపు నివారణ కోసం ఉపయోగించే గ్లైఫోసేట్ గడ్డి మందును టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే సిర్పూర్(టీ) మండలంలో గ్లైసిల్ బీటీ-3 విత్తనాలను పట్టుకుని బాధ్యులపై కేసులు నమోదు చేశారు. నకిలీ విత్తనాలు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, కృష్ణా జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి సరఫరా అవుతున్నట్లు విచారణలో నిందితులు పేర్కొంటు న్నారు.

**నకిలీ విత్తనాల నివారణకు కఠిన చట్టాలు..**

నకిలీ విత్తన క్రయ, విక్రయాల నివారణకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు రూపొందించాయి. మార్కెట్లో రైతులను మోసం చేసే అవకాశం ఉన్నందున ఆయాశాఖల ఆధ్వర్యంలో విత్తనాల అమ్మకాలను పర్యవేక్షిస్తుంటారు. విత్తనాల తయారీ అనంతరం వాటికి జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ అనుమతిస్తుంది. కేంద్ర, రాష్ట్రాల అనుమతితో మార్కెట్లో విక్రయాలు జరపాల్సి ఉంటుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. పూర్తిస్థాయి అనుమతులు లేకుండా అమ్మితే వారిపై విత్తన చట్టం, పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు. దీంతో పాటు నకిలీ విత్తనాలు తయారు చేసి ఇతర బ్రాండ్ల పేరుతో విక్రయిస్తే ఆయా కంపెనీలు ఇచ్చే ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేస్తారు. దీనితో పాటుగా భారతీయ శిక్షాస్మృతి కింద పోలీసులు కేసులు నమోదు చేస్తారు. తెలంగాణ ప్రభుత్వం కూడా నకిలీ విత్తన విక్రయ దారులపై ఉక్కుపాదం మోపాలని,పీడీయాక్ట్ ప్రయోగించాలని గతంలో అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

**నకిలీ విత్తనాలతో నష్టాలే ఎక్కువ..**

నకిలీ విత్తనాలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు ఉండవు. అధిక ధిగుబడులు, తక్కువ ఖర్చు అని రైతులకు మాయ మాటలు చెప్పి గ్లైసిల్ బీటీ-3(గడ్డి విత్తనాలు)పేరిట వ్యాపారులు, దళారులు రైతులకు అంటగట్టే ప్రయత్నం చేస్తుంటారు. రైతులు సైతం ఈ విత్తనాల పట్లనే ఆసక్తి కనబరుస్తున్నారు. కేవలం విత్తనాలు నాటుకొని, కలుపు నివారణకోసం మందు పిచికారి చేస్తే సరిపోతుందని అనుకునే రైతుల అమాయకమే దళారులకు లాభాన్ని చేకూరుస్తోంది. కానీ గ్లైసిల్ విత్తనాలను రైతులు తమ చేన్లల్లో వరుసగా ఏడు సంవత్సరాలు సాగుచేస్తే మరుసటి సంవత్సరం నుంచి కనీసం మొలక కూడా మొలవక పోవచ్చని వ్యవసాయ అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులు దళారుల వద్ద కొన్న నకిలీ విత్తనాలకు ఎలాంటి రశీదులు ఇవ్వరు కాబట్టి పంట నష్టపోతే రైతులకు ప్రభుత్వ సాయం అందదని అధికారులు హెచ్చరిస్తున్నారు. వీటి కారణంగా రైతుల భూముల భూసారం తగ్గి పోవడం, పర్యావరణ ముప్పు పొంచి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

**కఠిన చర్యలు కరువు..**

నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న క్రమంలో పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంలో అలసత్వమే ఈ దందా జోరుగా సాగడానికి కారణంగా పేర్కొనవచ్చు. నకిలీ విత్తనాలను పరీక్షలకోసం ల్యాబ్‌కు పంపడం రిపోర్ట్‌లు ఐదారు నెలల తర్వాత వచ్చే వరకు చార్జిషీట్ తయారు కాకపోవడంతో అక్రమ వ్యాపారులు ప్రతీ ఏటా ఈ దందానే వృత్తిగా ఎంచుకుంటున్నారు. దీనికి తోడు అధికారులు ఏటా నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పిస్తున్నా రైతులు దళారుల మాయమాటలతో ఏటా మోస పోతూనే ఉన్నారు. రైతులకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దు..**

నకిలీ విత్తనాలను రైతులు కొనుగోలు చేసి మోసపోవద్దు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ఎరువులు, విత్తనాల దుకాణాల్లో మాత్రమే విత్తనాలను, మందులను కొనుగోలు చేయాలి. నకిలీ విత్తనాల పట్ల నిఘా ఉంచి స్థానిక పోలీసు అధికారుల సహాయంతో ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నాం. నకిలీ విత్తనాలతో పట్టుబడ్డ వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే సమాచారం ఇచ్చి అధికారులకు సహకరించాలి. రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

# పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**ఉట్నూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉట్నూర్ మండలం పులిమడుగు గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. మనం జీవించడానికి పర్యావరణం చాలా ముఖ్యమైనదని అన్నారు. వాతావరణం అనుకూలంగా ఉండే విధంగా పర్యావరణం పట్ల శ్రద్ధ వహించడం ముఖ్యమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సూచించారు. అప్పుడప్పుడు మొక్కలు నాటి పర్యవరణలో భాగస్వాములు కావాలని కోరారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించుకోవడం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం, మనుగడకు, భవిష్యత్తు తరాలకు ప్రాథమిక అవసరం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నవీన్ కుమార్,ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ ఆదివాసి రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్, మాజీ ఉప సర్పంచ్ మారుతి గైక్వాడ్, నాయకులు సంతోష్ జాదవ్, అభిషేక్ పాల్గొన్నారు.

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో...**

**బెల్లంపల్లి :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందుండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంపెల్లి శంకర్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో ఉపాధ్యాయులతో మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపరచాలి



**బెల్లంపల్లి, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష చేపట్టి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. దాని ప్రతిని బెల్లంపల్లి ఏరియా డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ మధు కుమార్‌కు గురువారం బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో టీబిజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు అనుముల సత్యనారాయణ, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి రవుఫ్, సభ్యులు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల వెల్లువ

**ముథోల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఆయా గ్రామాలలో ఈ నెల 3వ తేదీ నుంచి రెవెన్యు సదస్సులు కొనసాగుతున్నాయి. గురువారం మండలంలోని ముద్గల్, వడ్తల్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిగాయి. దీంతో గ్రామాల్లోని రైతులు సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తులు రెవెన్యూ అధికారులకు అందజేశారు. ముద్గల్ గ్రామంలో 46 దరఖాస్తులు రాగ వడ్తల్ గ్రామంలో 69 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తసిల్దార్ శ్రీలత, ఆర్ఐ నారాయణ పటేల్, సరస్వతి వీఆర్ఏలు, రికార్డ్ అసిస్టెంట్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# 100 రోజులపాటు మొక్కలు నాటుదాం

**ఖానాపూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ దినోత్సవ సందర్భంగా వంద రోజులు ప్రతిరోజు రెండు మొక్కల చొప్పున మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహాజన జితేందర్, అధ్యక్షులు చిటికేశి రవీందర్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో వాసవి క్లబ్, అనిత క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతిరోజు రెండు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని, వాటి సంరక్షణ కూడా తామే చూసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి చిటికేసి సతీష్



కుమార్, కోశాధికారి కూరగాయల సతీష్ కుమార్, వనిత క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి కటకం స్వరూప రాణి, కార్యదర్శి నీలి శ్రీలత, కోశాధికారి మారా రమ, కట్కం వేణుగోపాల్, కటకం అశోక్ కుమార్, తదితరులు ఉన్నారు.

# పశువుల అక్రమ రవాణా నివారణకు చర్యలు



**దండేపల్లి, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
పశువుల అక్రమ రవాణా నివారణకు జిల్లా సరిహద్దులోని గూడెం చెక్‌పోస్టు వద్ద పకడ్బందీ చర్యలు చేపట్టి వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. మంచిర్యాల-జగిత్యాల జిల్లాల సరిహద్దులో దండేపల్లి మండలం గూడెం చెక్‌పోస్టును గురువారం ఆయన ఆకసిక్మంగా సందర్శించి వాహనాల తనిఖీని పరిశీలించారు. ఈనెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, ఎద్దులు, కోడే దూడలను అక్రమంగా తరలించకుండా ఉండేందుకు గూడెం చెక్‌పోస్టు వద్ద ప్రతీరోజు వాహనాలను తనిఖీ చేస్తున్నామని తెలిపారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా చెక్‌పోస్టులలో విధులు నిర్వహిస్తున్నారన్నారు.

**మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్**
**గూడెం జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టు తనిఖీ**

పశువులు రవాణా విషయంలో నిబంధనలు ఉల్లఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే బాధ్యులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ పండగ జరుపుకోవాలని సూచించారు. అనంతరం చెక్‌పోస్టు వద్ద పోలీసు సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. డీసీపీ వెంట లక్షెట్టిపేట సీఐడి రమణమూర్తి, దండేపల్లి, లక్షెట్టిపేట ఎస్సైలు ఎండి తహసీనోద్దీన్, సురేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## ఖందేవ్ ఆలయంలో మొహాతురు పూజలు

**నార్నూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ఖందేవ్ ఆలయంలో ఆదివాసీ గిరిజనులైన తొడసం వంశీయులు గురువారం మొహాతురు పూజలు చేశారు. నాటేందుకు సిద్ధంగా ఉంచిన విత్తనాలను దేవుడికి సమర్పించారు. ప్రతీ ఏటా విత్తనాలు నాటే ముందు తమ సంస్కృతి సంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ వస్తోంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తొడసం నాగోరావు మాట్లాడుతూ ఏడాదికోసారి పెద్దదేవుడితోపాటు కుల, గ్రామదేవతలకు నియమ నిష్టలతో పూజలు చేసి మొక్కుతామన్నారు. పూజల తర్వాతే వ్యవసాయ పనులు ప్రారంభిస్తామన్నారు. చిత్తగూడ, మాన్కాపూర్, నార్నూర్ గ్రామాలే కాక చుట్టుపక్కల నుంచి ఆదివాసీ గిరిజనులు తరలివచ్చారు. ఐటీడీఏ డైరెక్టర్ మాడవి మాన్కు, మాజీ ఎంపీపీ మెస్రం రూపేవ్, పూజార్లు తొడసం రాజు పటేల్, తొడడసం బాపురావు, కటోడా తొడసం అంబాజీరావుపటేల్, గ్రామాల పటేళ్లు పాల్గొన్నారు.

## బెజ్జూర్ ఎస్సైపై దాడి ఇద్దరిపై కేసు నమోదు

**బెజ్జూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం సలగుపల్లి వారాంతపు సంతలో బెజ్జూర్ ఎస్సై కే ప్రవీణ్ కుమార్ పై ఇద్దరు వ్యక్తులు గురువారం సాయంత్రం కాలర్ పట్టి దాడి చేశారు. పోలీసులు వాహనాల తనిఖీలు భాగంగా వారాంతపు సంతలో తనిఖీలు నిర్వహిస్తుండగా, దహేగాం మండలం మండలానికి చెందిన సంజీవ్ అనే వ్యక్తి పోలీసులు ద్విచక్ర వాహనాన్ని నిలిపివేయగా, సంజీవ్ బొగుడ గూడ గ్రామానికి చెందిన గోమాస దీపక్కు, గుమాస నారాయణ కు సమాచారం అందించారు. దీంతో ఆగ్రహానికి గురైన గోమాస దీపక్ ,నారాయణ లు కలిసి బెజ్జూర్ ఎస్సై కుమార్ వాహనాన్ని అడ్డుకున్నారు. ఎస్సై కాలర్ పట్టడంతో, పోలీసులు వాహనాన్ని ఎక్కించారు. పోలీసుల పట్ల పట్ల దీపక్ నారాయణలు దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంక పరిచారు. దీంతో ఎస్ఐ ఇద్దరు వ్యక్తులను పోలీస్ వాహనంలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. విధులకు ఆటంకం, గోమాస నారాయణ, దీపక్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. అరెస్టు చేసి రిమాండ్ కు పంపనున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
2025-26 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కొరకు గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి గాను మంచిర్యాలకు 33 సీట్లు కేటాయించగా 3వ తరగతిలో 17 సీట్లు, 5వ తరగతిలో 8 సీట్లు, 8వ తరగతిలో 8 సీట్లు ఉన్నాయని, ఈ నెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తులు ఉచితంగా లభిస్తాయని, పూర్తి చేసిన దరఖాస్తుకు బోనఫైడ్, సంబంధిత తహశిల్దార్చే జారీ చేయబడిన కులము, ఆదాయం, నివాసం ధృవీకరణ పత్రములు జతపరిచి ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గం? ల లోగా కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, అభ్యర్థులను ఈ నెల 20వ తేదీ ఉదయం 11 గం? లకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

◆ వివిధ శాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ.పి.ఓ.లతో పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. స్వచ్ఛభారత్ పథకం క్రింద బహిరంగ మల, మూత్ర విసర్జనను నియంత్రిస్తూ చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా నిరోధించడం జరిగిందని, ప్లాస్టిక్ వేస్ట్ నిర్వహణ క్రింద మంజూరైన నిధులను సద్వినియోగపర్చాలని తెలిపారు. అటవీ ప్రాంతాలలో రహదారులు, అంగన్వాడీ కేంద్రాలు, నీటి ట్యాంక్ ల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆమోదం కొరకు సమర్పించాలని, ప్రతిపాదనలలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లల బరువు, ఎత్తు, కొలతలు సమయానుసారంగా పరిశీలించాలని, శారీరక, మానసిక ఎదుగుదలను పరిశీలించి లోపాలు గల పిల్లలను గుర్తించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా పౌష్టికాహారం, అవసరమైన మందులు అందించాలని, వార్డు అధికారులు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అవసరాలను గుర్తించాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో పన్ను వసూలు 100 శాతం సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పథకం ఫలాలు అందే విధంగా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో మండల స్థాయి కమిటీలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేసి అర్హుల జాబితా, వివరాలను పైస్థాయి కమిటీకి అందించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఇదే విధంగా మున్ముందు మరిన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని, విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణాన్ని కాపాడుకుందాం

**బోథ్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
పర్యావరణానికి హాని కలిగించే కాలుష్య కారకాలైన ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి ప్రకృతిని కాపాడుకోవాలని బోథ్ ఎఫ్.ఆర్.వో ప్రణ య్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో అటవీశాఖ అధికారులు, పోలీస్‌ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని తీశారు. పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి పలువురికి అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వన్యప్రాణులకు, అడవికి సేవలు అందించిన పలువురిని శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు, ఎంపీడీవో రమేష్, ఎస్సై ప్రవీణ్, మార్కెట్ చైర్మన్ గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, అబ్రార్, చట్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి మండపంలో మొక్క నాటిన నవ దంపతులు



**ఆదిలాబాద్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఓ నూతన జంట మొక్కను నాటి ఆదర్శంగా నిలిచారు. గురువారం ఆదిలాబాద్‌లోని ఓ గార్డెన్‌లో జనవిజ్ఞాన వేదిక జిల్లా శాస్త్ర ప్రచార కన్వీనర్ వేముల నాగరాజు-దీప వివా హం సందర్భంగా జనవి జ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన వధూవరుల చేత పెళ్లికి గుర్తుగా గార్డెన్‌లోనే ఒక మొక్కను నాటించి పెళ్లి మండపంలో పర్యావరణ ఆవశ్యకతను అందరికీ తెలియజేశారు. భవిష్యత్తు తరాలకు కాలుష్యం లేని పర్యావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని నూతన వధువరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉమాకాంత్, ఉషన్న జిల్లా కమిటీ సభ్యులు శ్రీధర్ బాబు, సంతోష్ కుమార్ వీరన్న, గంగన్న, శ్రీనివాస్, లింగన్న సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్



**మంచిర్యాల, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకుందాం అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో పర్యావరణాన్ని కాపాడాలని ఉద్దేశంతో మొక్కల పెంపకం నిర్వహిస్తున్నామని, పర్యావరణం బాగుంటేనే దేశము, సమాజం బాగుంటుందని, రాబోవు తరాలకు మంచి వాతావరణంతో కూడుకున్నటువంటి సమాజాన్ని అందించగలుగుతామనే ఉద్దేశంతోనే నరేంద్ర మోడీ జూన్ 5ను పురస్కరించుకుని పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం మొదలుపెట్టారన్నారు. అదే విధంగా జూన్ 21న యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో, ప్రతి బూత్‌లో యోగ డే కార్యక్రమాలు నిర్వహించే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దుర్గం అశోక్, తులా ఆంజనేయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## చట్టాలపై అవగాహన ఉండాలి

**నిర్మల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా జడ్జి శ్రీవాణి సూచించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మొక్కలునాటారు. అనంతరం వివిధ చట్టాల గురించి తెలిపారు. బాలికల చట్టాల వినియోగాన్ని వివరించారు. కార్యక్రమంలో సెషన్స్ జడ్జి రాధిక, సీనియర్ సివిల్ జడ్జిశ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి రవీందర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ మేనేజర్‌కు ఉత్తమ అవార్డు

**జైపూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీఎఫ్‌సీ) మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ గురువారం ఆ సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రావణి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీజీఎఫ్ సీ డివిజన్ కేంద్ర కార్యాలయం కాగజ్‌నగర్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు పొందారు. టీజీఎఫ్‌సీ ఏర్పడి దశాబ్దికాలం పూర్తయిన సందర్భంగా ప్లాంటేషన్‌లో నిర్వహణలో ఉత్తమ పనితీరుకు గాను ప్రోత్సాహకంగా ఈ అవార్డు అందించినట్లు తెలిపారు. ఈమేరకు ఆయనను పలువురు అభినందించారు.




## విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి



**ఆదిలాబాద్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న భీంపూర్ మండల పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసే పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సరిహద్దులు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రానన్న బక్రీద్ పండగ పోలీస్ స్టేషన్లను అప్రమత్తమై ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జైనథ్ మండలం పిప్పర్‌వాడ చెక్‌పోస్టును పరిశీలించారు. చెక్‌పోస్టు గుండా అక్రమంగా పశువుల రవాణా జరగకుండా నిరోధించాలని, 24 గంటలు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో బక్రీద్ సందర్భంగా ఎనిమిది చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రానున్న గ్రామ పంచాయతీ ఎలక్షన్లకు ప్రతి ఒక్కరూ పూర్తి సంసిద్ధులై ఉండాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి సమస్యలకైనా జిల్లా పోలీసు యంత్రాంగం డయల్ 100 ద్వారా అందుబాటులో ఉంటుందని తెలియజేయాలన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలియజేయాలన్నారు.

# వన్ పీస్ లో బాలయ్య బ్యూటీ థై షో..



నటి ప్రగ్య జైస్వాల్ తన సోషల్ మీడియాలో మరో గ్లామరస్ ఫొటో షూట్ తో సోషల్ మీడియాను హీటెక్కించింది. వన్ పీస్ లో హాట్ ఫోజులతో ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి. ప్రగ్య జైస్వాల్ తరచూ సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటో షూట్లతో నెటిజన్లను ఫిదా చేస్తుంటుంది. తాజాగా వన్ పీస్ లో ఈ బ్యూటీ షేర్ చేసిన హాట్ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. వన్ పీస్ థై షో చేస్తూ అందాలను ఆరబోసింది. ఈ ఫొటోలు కుర్రాళ్ళ హార్ట్ బీట్ అమాంతం పెంచేశాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు వావ్, సూపర్ అంటూ ఫైర్ ఎమోజీలతో కామెంట్లు పెడుతున్నారు. ప్రగ్య బాలయ్య సరసన అఖండ సినిమాతో భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ప్రస్తుతం అఖండ 2లో కూడా నటిస్తోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా సత్తా చాటుతోంది ఈ బ్యూటీ. ఇటీవలే అక్షయ్ కుమార్ సరసన 'ఖేల్ ఖేల్ మైన్' సినిమాలో మెరిసింది. ప్రగ్య తెలుగులో కంచె, డాకుమహారాజ్, ఆచారి అమెరికా యాత్ర, జయ జానకి నాయక సినిమాల్లో నటించింది. నెక్స్ట్ బెల్లంకొండ శ్రీనివాస్ జోడీగా 'టైసన్ నాయుడు ' ప్రాజెక్ట్ సైన్ చేసింది.

# ఆ రెండింటి మీద శ్రీలీల ఆశలు..?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల ఇలా వచ్చి అలా తన యాక్టింగ్ డ్యాన్స్ లతో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ధమాకా హిట్ తో టాప్ లీగ్ లోకి వెళ్లిన శ్రీలీల ఆ వరుసలోనే స్టార్ అవకాశాలు తెచ్చుకుంది. చేసిన సినిమాలు కొన్ని ఫ్లాప్ అవ్వడం వల్ల అమ్మడికి షాక్ తగిలినట్టు అయ్యింది. ఒకటి రెండు ఛాన్స్ లు చేతిదాకా వచ్చి చేజారాయి. ఐతే ఇక అమ్మడి పని అయిపోయిందా అనుకునే సరికి మళ్లీ పుంజుకుంటుంది. శ్రీలీల తెలుగులో రెండు సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి మాస్ జాతర కాగా మరొకటి లెనిన్. ఈ రెండు సినిమాలు కూడా మంచి అంచనాలతో వస్తున్నాయి. అఖిల్ సరసన మొదటిసారి జత కడుతున్న శ్రీలీల లెనిన్ అంటూ రాబోతుంది. సినిమా టీజర్ ఇంప్రెస్ చేయగా సంథింగ్ స్పెషల్ గా ప్రాజెక్ట్ ఉండేలా ఉంది. మరోపక్క మాస్ జాతర సినిమా కూడా రవితేజ మార్క్ మాస్ ఎంటర్టైనర్ గా వస్తుందని తెలుస్తుంది. ఈ రెండు సినిమాల మీదే శ్రీలీల తన ఆశలన్నీ పెట్టుకుంది. తెలుగులో మళ్లీ వరుస అవకాశాలు రావాలంటే మాత్రం ఇవి హిట్టు పడాల్సిందే. టాలీవుడ్ లో కాకుండా శ్రీలీల కోలీవుడ్ లో పరాశక్తి సినిమా చేస్తుంది. శివ కార్తికేయన్ హీరోగా సుధ కొంగర డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఆ మూవీపై కూడా ఇంట్రెస్టింగ్ బజ్ నడుస్తుంది. వీటితో పాటు బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ తో శ్రీలీల ఆషికి 3 సినిమా చేస్తుంది. ఆషికి 2 ఎంత పెద్ద హిట్టైందో తెలిసిందే. ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ ఆషికి 3 వస్తుంది. ఆ సినిమాలో శ్రీలీల ఛాన్స్ అందుకోవడం గొప్ప విషయం. ఈ సినిమా అంచనాలను అందుకుంటే మాత్రం శ్రీలీల బాలీవుడ్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకునే ఛాన్స్ ఉంది. ఇవే కాకుండా మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది. ఐతే అక్కడ ఇక్కడ ఏమో కానీ శ్రీలీల మాత్రం తెలుగులో తన సత్తా చాటాలని చూస్తుంది. ఎందుకంటే తెలుగులో చేస్తున్న పాన్ ఇండియా సినిమా ఛాన్స్ అందుకుంటే నేషనల్ వైడ్ గా పాపులారిటీ తెచ్చుకునే అవకాశం ఉందని అలా సెట్ చేస్తుంది అమ్మడు. మరి అమ్మడి ప్రయత్నాలు ఎంతవరకు వర్క్ అవుట్ అవుతాయో చూడాలి.

# చండీ హోమం చేసిన మెగా డాటర్.. ఎందుకో తెలిస్తే షాక్....



మెగాస్టార్ చిరంజీవి సోదరుడు నాగబాబు కూతురు నిహారిక కొణిదెల గురించి అందరికీ తెలిసిందే. బుల్లితెర ద్వారా సినిమా రంగానికి పరిచయం అయిన నిహారిక పలు వెబ్ సిరీస్ లతో పాటు కొన్ని చిత్రాల్లోనూ నటించింది. తెలుగుతో పాటు ఇతర భాష సినిమాల్లోనూ నటించిన అంతగా గుర్తింపు రాలేదు. దీంతోపాటు పెళ్లి కూడా ఆమెకు కలిసిరాలేదు. జొన్నలగడ్డ చైతన్య అనే యువకున్ని పెళ్లి చేసుకున్న నిహారిక కొంతకాలం కాపురం కూడా చేసింది. ఆ తర్వాత ఏమైందో ఏమో తెలియదు కానీ ఇద్దరూ విడిపోయారు. ఈ విషయం అప్పుడు సంచలనంగా మారింది. అయితే ఆ తర్వాత నిహారిక ఎవరితోనో రిలేషన్‌లో ఉందన్న ప్రచారం సాగింది. కానీ అదేం కాలేదు. చివరికి మళ్లా సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. తన సొంత నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి కమిటీ 'కమిటీ కుర్రోళ్లు' పేరుతో సినిమాను నిర్మించింది. ఈ సినిమా విజయవంతంగా నడిచింది. 'కమిటీ కుర్రోళ్లు' మూవీ బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించింది. అంతేకాకుండా భారీ కలెక్షన్లు రాబట్టడంతో పాటు పలు అవార్డులు కూడా సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో చిన్న పాత్రలో నటించిన నిహారిక మరి కొన్ని చిత్రాల్లోనూ నటించింది కానీ హిట్ అందుకోలేకపోయింది.ఇదిలా ఉంటే.. ప్రస్తుతం మరో సినిమాను నిర్మిస్తున్న నిహారిక సోషల్ మీడియాలో కూడా ఫుల్ యాక్టీవ్‌గా ఉంటుంది. ఈ క్రమంలో తన నిర్మాణ సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ముందు ముందు మరిన్ని సినిమాలు నిర్మించాలనుకుంటుందట. దీనికోసం తన నిర్మాణ సంస్థలో చండీ హోమం చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక అది చూసిన నెటిజన్లు అసలు ఆమె హోమం చేయడానికి కారణం ఏంటి.. ఈ సమయంలో ఎందుకు చేసిందని నెట్టింట పలు చర్చలు జరుగుతున్నాయి. అయితే తను నిర్మించే చిత్రాలు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విఘ్నంగా కొనసాగడానికి యాగం చేస్తుందని తెలిపారు.



# వన మహోత్సవాన్ని ప్రణాళికబద్ధంగా విజయవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావులో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ.పి.ఓ.లతో వన మహోత్సవం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాయువు, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహెూత్సవంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా ప్రణాళికబద్దంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో పంచాయతీరాజ్, మున్సిపల్, అటవీ, ఆబ్కారీ, నీటిపారుదల శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం ద్వారా, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ ద్వారా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. గౌడ కులస్తులు లబ్ది పొందే విధంగా చెరువు గట్లు, కెనాల్, ఇతర అవసరమైన ప్రాంతాలలో ఈత, తాటి మొక్కలు నాటాలని, ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో దానిమ్మ, బొప్పాయి, నిమ్మ వంటి పండ్లు, ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటాలని తెలిపారు. అటవీ శాఖ సమన్వయంతో భూమి రకాన్ని నిర్ధారించి తదనుగుణంగా అవసరమైన మొక్కలను నాటాలని, ప్రహారీగోడ వెంబడి అలంకరణ మొక్కలు, లోతట్టు ప్రాంతాలలో పెరిగే మొక్కలను గుర్తించి నాటాలని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పోడు భూములు, షెడ్యూల్డ్ తెగలు-అటవీ శాఖ మధ్య వివాదాస్పద భూములలో జాతీయ వెదురు పథకం క్రింద వెదురు మొక్కలను నాటి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, తద్వారా రైతులకు, అటవీ శాఖకు లాభదాయకమని తెలిపారు. జాతీయ వెదురు పథకం క్రింద జిల్లాకు 50 ఎకరాలలో వెదురు మొక్కల పెంపకం లక్ష్యంగా కేటాయించడం జరిగిందని, ఎకరానికి 160 మొక్కలు నాటవచ్చని, 3 సంవత్సరాలలో చేతికి వస్తాయని, భూసారం పెంపొందించడానికి, ఆర్థికంగా లాభం పొందేందుకు ఈ పథకం లాభదాయకమని అన్నారు. రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్లో భాగంగా రావి, మర్రి, పూలు, పండ్ల మొక్కలకు ప్రాధాన్యత నిస్తూ భూముల సంబంధిత శాఖల సమన్వయంతో ప్రయోజకరమైన మొక్కలను నాటాలని, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అటవీ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీల వారిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి పరిరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యానవన శాఖకు కేటాయించే లక్ష్యాలకు అనుగుణంగా పొలం గట్లపై ఉద్యానవన మొక్కలు నాటడంపై రైతులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు.





## ఎరువుల డీలర్స్‌కు కొత్త మిషన్లు అందజేత

**బెల్లంపల్లి, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి రైతు వేదికలో గురువారం ఎరువుల డీలర్లకు ఈపీఓఎస్ మిషన్‌లను జిల్లా వ్యవసాయాధికారి కల్పన అందజేశారు. బెల్లంపల్లి, తాండూర్, కాసిపేటలోని 40 మంది ఎరువుల డీర్లకు కొత్త ఈపీఓఎస్ మెషిన్స్‌ను జిల్లా వ్యవసాయ అధికారి కల్పన అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డీలర్స్ విధిగా మెషిన్ వాడి ఎరువులు అమ్మాలన్నారు. ఎరువుల నిలువ, విక్రయాల వివరాలు ఎప్పటికప్పుడు మెషిన్ లో అప్లోడ్ చేయాలన్నారు. స్టాక్ వివరాలు అప్లోడ్ చెయ్యని డీలర్స్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏడీఏ రాజా నరేందర్, బెల్లంపల్లి వ్యవసాయ అధికారి ప్రేమాకుమార్, తాండూర్ వ్యవసాయ అధికారి సుష్మ, కాసిపేట వ్యవసాయా అధికారి ప్రభాకర్, జిల్లా సాంకేతిక వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈఓ సిహెచ్ తిరుపతి, డీలర్స్ పాల్గొన్నారు.

## కూతురుపై అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు

**నిర్మల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

కూతురిపై కామంతో కళ్ళు మూసుకొని అత్యాచారానికి పాల్పడిన తండ్రికి గురువారం నిర్మల్ జిల్లా జడ్జి శ్రీవాణి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5వేల జరిమానా విధించినట్టు ఏఎస్పీ ఉపేందర్ రెడ్డి తెలిపారు. 2021, ఏప్రిల్ 16న సోన్ మండలంలోని గాంధీ నగర్ గ్రామంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆరేళ్ల కూతురుపై అదే గ్రామానికి చెందిన తండ్రి అత్యాచారానికి పాల్పనట్టు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి డీఎస్పీ ఉపేందర్‌రెడ్డి సోన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా తండ్రి చేసిన నేరం రుజువు కావడంతో గురువారం జిల్లా జడ్జి శ్రీవాణి తీర్పు వెలబడినట్లు వారు వివరించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**మంచిర్యాల సీనియర్ సివిల్ జడ్జి రమమోహన్ రెడ్డి**

**ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం**

**లక్షెట్టిపేట, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

పర్యావరణం కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మంచిర్యాల సీనియర్ సివిల్ జడ్జి డి రమమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకుని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్‌తో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ పర్యావరణం పెంపొందించాలంటే విధిగా ప్రతీ ఒక్కరు మొక్కలను నాటి వాటిని పరిరక్షిం చాలని, ప్లాస్టిక్ వాడకాన్ని కూడా పూర్తిగా తగ్గించుకోవాలని సూచించారు. మొక్కలు, చెట్లు లేకపోవడంతోనే రోజు రోజుకు భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయని, అడవుల్లో చెట్లు లేక జంతువులు జనవాసాల్లోకి వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట అటవీక్షేత్ర అధికారి అత్తె సుభాష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, ఏజీపీ సత్యం, సీనియర్ న్యాయవాదులు అక్కల శ్రీధర్, కారుకూరి సురేందర్, రవీందర్‌రావు, నళినికాంత్,



నేరెళ్ల పద్మ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**లక్షెట్టిపేట:** లక్షెట్టిపేట ప్రపంచ పర్యవరణ దినోత్సవం సందర్భంగా వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో బాగంగా మున్సిపాలిటీ ఆద్వర్యంలో పలు వార్డుల్లో సిబ్బంది మొక్కలను నాటారు. ప్రజలకు తడి పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌పెక్టర్స్ ప్రశాంత్, నరేష్ తో పాటు సిబ్బంది కట్ల రాకేష్, శంకరయ్య ఉన్నారు. ప్రతీ పౌరుడు ప్రకృతిని, పర్యా వరణాన్ని పరిరక్షించేందుకు పాటుపడాలని వాల్టా అథారిటి సభ్యుడు గుండేటి యోగేశ్వర్ సూచించారు. గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్‌మణికుమార్‌తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసరాల్లో పలు మొక్కలను నాటారు. జీవ జాతులకు హాని చేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని, ప్రకృతి పర్యావర ణాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంసీసీ అధ్యక్షుడు ప్రకాశ్‌రావు, డీజీఎం అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి :** ప్రతీఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజలింగు తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. మంచి ర్యాలలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా ముం ు వెళ్లాలని సూచించారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు పటిష్టమైన చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల ఈ.వి.ఎం. గోదామును ప్రత్యేక ఉపపాలనాధికారి డి. చంద్రకళ, ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ.వి.ఎం. గోదాములో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లు, ఇతర ఎన్నికల సంబంధిత సామాగ్రిని భద్రతపరిచి నిరంతరం పరిరక్షించడం జరుగుతుందని, త్రైమాసిక పరిశీలనలో భాగంగా అధికారులు, పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. సి.సి. కెమెరాల



ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, భద్రతా సిబ్బంది పర్యవేక్షణలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరికి బాధ్యత

**నిర్మల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ కాలనీలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సం రక్షించాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## నకిలీ పత్రాలతో స్థలం కబ్జా

### ఐదుగురిపై కేసు నమోదు : డీఎస్పీ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

నకిలీ పత్రాలు సృష్టించి స్థలం కబ్జా చేసిన అయిదుగురిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని గణేష్ టాకీస్ పక్కన ఉన్న ఓ షాపు యజమాని బుచ్చమ్మకు చెందిన షాపు కబ్జా చేయాలనే దురుద్దేశంతో సయ్యద్ జహీరుద్దీన్ కిరాయితో ఉంటూ నకిలీ లీజు పత్రాలు సృష్టించాడు. అనంతరం పట్టణానికి చెందిన డాక్యుమెంట్ రైటర్ ఫైజుద్దీన్ సిద్ధి, మహమ్మద్ సోహెబ్, ఎస్తేర్ హుస్సేన్, షేక్ అబిద్‌లు ఈ పత్రాల ఆధారంగా షాపును కబ్జా చేసినకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న వన్ టౌన్ పోలీసులు విచారణ చేపట్టి ఐదుగురిపై కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**చెన్నూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షించినట్లయితే భావితరాలకు శ్రేష్ఠమైన వాయువును అందించిన వారమవుతామన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి మాస్క్, క్యాప్‌లు, తదితర సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవం

**ముథోల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మండలంలోని విట్టోలి గ్రామంలో గురువారం ఎంపీడీవో శివకుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణకై మన వంతు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎంపీడీవో శివకుమార్ అన్నారు. ప్లాస్టిక్ ను నిర్మూలించి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకుందామని అవగాహన కల్పించారు. అలాగే మండల కేంద్రమైన ముథోల్‌లో అమృత్ ఆరోవర్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శిరీష రెడ్డి, ఉపాధి సిబ్బంది పంచాయతీ కార్యదర్శిలు అనూష, తదితరులున్నారు.



# పోలీసు జాగిలాలకు ప్రత్యేకంగా ఈత కొలను

**ఆదిలాబాద్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

జాగిలాలు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్నీ కాపాడుకుంటూ ఉన్నప్పుడు విధుల నందు ఉత్తమ ప్రదర్శనను అందిస్తాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జాగిలాల బృందానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈతకొలను ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాగిలాలు విధులు నిర్వర్తించి సేద తీరడానికి ఈ ఈతకోలను ఉపయోగపడుతుందని తెలిపారు. వేసవికాలంలో ఎండ తీవ్రతను తట్టుకోవడానికి వాటి ఆరోగ్యం దృష్ట ఈతకోలను ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అత్యవసర సమయాలలో నదులలో, వాగులలో తమను తాము కాపాడుకోవడానికి, ఇతరులను రక్షించడానికి జాగిలాలకు ప్రత్యేకంగా ఈత అవసరం ఎంతగానో ఉంటుందని, అలాంటి సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మందస్తు జాగ్రత్తలతో ఈ ఈతకొలను ప్రారంభించి శిక్షణను అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఎనిమిది జాగిలాలు ఉండగా అందులో ఐదు పేలుడు పదార్థాలను కనుగొనే జాగిలాలు, రెండు నేరస్తులను పట్టుకునే విధంగా శిక్షణ పొందిన జాగిలాలు, మాదక ద్రవ్యాలను, గంజాయి లాంటి వాటిని కనుగొనడంలో ఉన్న ఒక జాగిలం అందుబాటులో ఉందని తెలిపారు. వీటన్నిటికీ ఈతకులను ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్



డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ పి రమేష్, సాయుధ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొచ్చెర జలపాతంలో పడి వ్యక్తి మృతి

**బోథ్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతంలో నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన నర్సారెడ్డి అనే వ్యక్తి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన వ్యక్తి దాదాపు 30 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తున్నాడు. పలు బ్యాంకులలో పంట పెట్టుబడి కోసం భూమిని తాకట్టు పెట్టి అప్పులు తీసుకున్నాడు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక మద్యానికి బానిస అయ్యాడు. అంతేగాకుండా రైతుబంధు, రుణమాఫీ కూడా కాలేదని అన్నారు. తీసుకున్న అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురై గురువారం జలపాతంలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి కుటుంబీకులు తెలిపారు. జలపాతం వద్ద సంఘటన జరిగిన వెంటనే అటవీ శాఖ అధికారి ప్రణయ్, సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై ప్రవీణ్ కుమార్ తమ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని గజ ఈత గాళ్ళను పిలిచి జలపాతం నుండి మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



**నిర్మల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

పట్టణానికి చిన్న మీడియా అధ్యక్షుడు అఖిల్ రెబల్ మాతృమూర్తి అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. మంత్రితో పీవీ రమణ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్, రాజు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్, రవి, తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం



**ఇంద్రవెల్లి, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని మండల అటవీ శాఖ అధికారి సంతోష్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ సిబ్బందితో మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోన్ కాంబ్లే జితేందర్, సోమోరే నాగోరావు, ఎఫ్ఎస్ఓ రాజేందర్, చంద్రారెడ్డి, భూమన్న, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీలో నవీన బోధన వ్యూహాలపై ఎఫ్‌డీపీ

**ముథోల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

ఆర్జీయూకేటీలో గురువారం 'నవీన బోధన వ్యూహాలు' అనే అంశంపై ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక బోధన పద్ధతులపై అధ్యాపకులకు ఇన్చార్జి వీసీ గోవర్ధన్ అవగాహన కల్పించారు. బోధనలో నూతన తీరుతెన్నులను వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులు ప్రముఖ శిక్షణ నిపుణుడు రమేష్ వేముగంటి వివిధ అంశాల గురించి తెలియజేశారు. విద్యార్థుల ప్రయోగశాలలు, వర్క్‌షాప్‌లు, ప్రాజెక్టులు, గ్లోబల్ థింకింగ్‌లో అభ్యాసాన్ని మెరుగుపరచడం ద్వారా ప్రభావవంతమైన బోధనకు అవసరమైన జీవన నైపుణ్యాలు కల్పించవచ్చన్నారు. అసోసియేట్ డీన్లు డాక్టర్ మహేశ్, డాక్టర్ విఠల్, నాగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.





### పోలీస్ స్టేషన్ ఎదుట

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి

**ముథోల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర పోలీస్ స్టేషన్ ముందు ఓ వ్యక్తి తలకు బలమైన గాయాలతో అనుమానాస్పద స్థితిలో పడి ఉన్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బుధవారం రాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలను బహిర్గతం కానివ్వకుండా జాగ్రత్తలు తీసుకున్నారు పోలీసులు. గురువారం ఉదయం డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులతో సంఘటనా స్థలంలో ఆధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. భద్రత విషయం పట్ల అవగాహన కల్పిస్తూ అందరినీ సీసీ కెమెరాలు అమర్చుకోవాలని చెప్పే పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ ముందే కెమెరాలు అమర్చకపోవడం పట్ల ఆశ్చర్యచికితులు అవుతున్నారు. అయితే గాయాలతో పడి ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించడంలో అంబులెన్స్ సిబ్బంది స్పందించకపోవడంతో ఆటోలో అర్ధరాత్రి భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తుంది. గాయాలపాలైన వ్యక్తి వద్ద సాగర్‌గా గుర్తించినట్లు సంఘటనా స్థలం వద్ద పడి ఉన్న లేబర్ కార్డు ఆధారంగా తెలిసింది.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**ముథోల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బోరిగాం గ్రామంలో గురువారం విద్యుత్‌షాక్‌తో నారయనోల్ల సాయన్న అనే రైతుకు చెందిన గేదె మృతి చెందింది. గ్రామ చివరన గేదె మేయాడనికెళ్లగా.. తెగిపడిన విద్యుత్ తీగలు ఉండడంతో గేదేమేస్తూ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. గేదె విలువ రూ.70 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

## మహిళ కడుపులో కణతి తొలగింపు

**ముథోల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

కడుపునొప్పితో బాధపడుతున్న ఓ మహిళకు భైంసా ఏరియాస్పత్రి వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించి ఆరు కిలోల కణతిని తొలగించారు. ముథోల్ మండలం చింతకుంటకు చెందిన చిన్నమ్మ(58) కొద్దికాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఈక్రమంలో మూడు రోజుల క్రితం భైంసా ఏరియాస్పత్రిలో చేరగా, పరీక్షించిన వైద్యులు ఆమె కడుపులో కణతి ఉన్నట్లు గుర్తించారు. గురువారం వైద్యులు అపూర్వ, రజనీకాంత్, ప్రీతి నేతృత్వంలో మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి, కణతి తొలగించారు. బాధిత మహిళ కుటుంబీకులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్ వైద్య బృందాన్ని అభినందించారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం



## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్

**ఆసిఫాబాద్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ తెలిపారు. హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా పనిచేసిన పాటిల్ కాంతిలా ల్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బదిలీపై వచ్చారు. 2020 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన కాంతిలాల్ 2018లో యూ.పి.ఎస్.సి సర్వీస్ ద్వార ఎంపికై భద్రాద్రి కొత్తగూడెం ఏఎస్పీగా 2022లో పనిచేసి, 2023 జనవరి నుండి 2024 జులై వరకు నిర్మల్ జిల్లా భైంసా ఎఎస్పీ గా, 2024 జులై నుండి హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంటుందని, పౌరుల రక్షణ పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. సామాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందనీ, శాంతి భద్రతల విషయంలో ను కఠినంగా వుంటామని, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని వ్యక్తిగత, మతపర దూషణలకు పాల్పడితే చర్యలు తప్పవని, ఎవరైనా సామన్య ప్రజలను, ఎవరైన వ్యక్తిగతంగా చేసుకోని సామాజిక మాధ్యమాల ద్వారా చెడు ప్రచారం చేసిన, వ్యాక్యలు చేసిన వారిపై చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా, విద్వేషాలను రెచ్చగోట్టేవారిని పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.

# రూ.6వేలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి

## ప్రోత్సహించిన ఇన్చార్జి ఆర్ఎస్ఐ కూడా.. ఇద్దరిని అదుపులోకి తీసుకున్న అధికారులు

**నిర్మల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంపై గురువారం ఏసీబీ అధికారులు దాడి చేశారు. బాధితుడు తన గృహానికి ఇంటి నంబర్ కేటాయించడానికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగి షోయబ్ రూ.6వేలు ఇస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఓ ఇంటి యజమాని ఇటీవల ఇంటి నిర్మాణం పూర్తి చేశాడు. ఆ ఇంటికి సంబంధించిన అసిస్మెంట్ (ఇంటి నంబర్) కోసం చలానా కట్టి మున్సిపల్ రెవెన్యూ సెక్షన్‌లోని సంబంధిత అధికారులను కలిశాడు. ఇందుకు రూ.6వేలు



లంచం ఇవ్వాలని అవుట్ సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న బిల్ కలెక్టర్ షోయబ్ అహ్మద్ డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడం ఇష్టంలేని ఆ యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు ఆ యజమాని బిల్ కలెక్టర్‌కు లంచం ఇస్తుండగా గురువారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అధికారులు షోయబ్‌ను విచారించగా.. లంచం తీసుకునేలా సీనియర్ అసిస్టెంట్, ఇంచార్జీ ఆర్ఐ సంతోష్ ప్రోత్సహించారని తెలిపాడు. ఈ మేరకు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ప్రభుత్వశాఖల ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే 1064 లేదా 9440446108 నంబర్లకు తెలుపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రతీ ఒక్కరూ అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కావాలన్నారు.

విలేకరులు
కావలెను
ప్రభాత
సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు,
మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY




# నార్త్ ఎవరెస్ట్ బెస్‌కు చేరిన ఎంజేపీ విద్యార్థి

**లక్ష్మణచాంద, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

అడ్వెంచర్ శిక్షణలో భాగంగా తెలంగాణ మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది విద్యార్థులకు రెండు దఫాలుగా భువనగిరిలోని రాక్‌క్లైంబింగ్ కేంద్రంలో శిక్షణ ఇచ్చారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 20 మంది ఎవరెస్టు బేస్ క్యాంప్‌కు ఎంపికయ్యారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ, రాకేశ్ ఆధ్వర్యంలో పర్వతారోహణకు వెళ్లారు. గతనెల 25న నేపాల్‌లోని టెన్ జింగ్ హిల్లరీ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. జూన్ 10 వరకు ఈ ప్రయాణం సాగనుంది. గురువారం 5364 మీటర్ల పొడవైన నార్త్ ఎవరెస్ట్ బేస్ క్యాంపు దిగ్విజయంగా చేరుకున్నారు. ఇందులో లక్ష్మణచాంద మండలం రాచాపూర్ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి గోకుల్ నాయక్ ఉన్నారు. సదరు విద్యార్థికి ఆర్సీవో శ్రీధర్, డీసీవో గీత, ప్రిన్సిపాల్ రాజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు అక్కడకు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు.



# మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**ఖానాపూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరం పాటుపడాలని కోరారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యం కోసం శ్రమించాలి



**ఉట్నూర్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం శ్రమించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. హైదరాబాద్‌లోని మోడల్స్ కళాశాలలో ఉచిత ఇంటర్, ఐఐటీ, జేఈఈ కోచింగ్ కోసం ఎన్నికైన 15 మంది విద్యార్థులను ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు పంపించారు. ఈ సందర్భంగా జెండాను ఊపి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో ఆశ్రమ గురుకుల పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థులను రాత పరీక్ష ,ఇంటర్వ్యూలు నిర్వహించగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 15 మంది విద్యార్థులను ఐఐటీ, జేఈఈ కోచింగ్ కోసం ఐటీడీఏ ద్వారా చదివిస్తున్నామని వెల్లడించారు. ఎంపికైన గిరిజన విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ట్రైబల్ వెల్ఫేర్ డీడీ అంబాజీ, ఏసీఎంవో జగన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి




**నిర్మల్, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని జిల్లా జడ్జి శ్రీవాణి పిలుపునిచ్చారు. గురువారం నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ కాలనీలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ఇతర న్యాయమూర్తులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ లోపం కారణంగా వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రాధిక శ్రీనివాస్ రవీందర్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ అధికారులు న్యాయవాదులు పాల్గొన్నారు

# ఓరియంట్ ఎన్నికల తేదీ ప్రకటన వాయిదా

**కాసిపేట, జూన్ 5 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్ని కల నిర్వహణ తేదీ ప్రకటన వాయిదా పడింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి గురువారం ఆదిలాబాద్ డీఎస్సీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్మిక శాఖ అధికారులు ఎన్నికల తేదీ ప్రకటించనున్నట్లు తెలుపడంతో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు భారీగా తరలి వెళ్లారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ సెలవులో ఉన్నందున రెండు మూడు రోజుల్లో తిరిగి సమావేశంనిర్వహించి తేదీని ప్రకటిస్తామని అధికారులు పేర్కొన్నారు. దీంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెనుదిరిగారు.